# పత్రికా ప్రచురణార్థము

భారత ఎన్నికల సంఘం వారి ఆదేశములను అనుసరించి, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల **నియోజకవర్గం** ఓటరు నమోదు కార్యక్రమము లో భాగంగా ఈ రోజు అనగా **ది.01.10.2020 (గురువారం) నుండి 06.11.2020 (శుక్రవారం)** వరకు దరఖాస్తులు (ఫారం-18) సంబంధిత కార్యాలయాలలో (రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు మరియు జిల్లాలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాలలో) స్వీకరించబడును.

ఇట్టి కార్యక్రమములో **తేది.01.11.2017 నాటికి** గుర్తింపు పొందిన ఏదేని విశ్వ విద్యాలయంలో పట్టభద్రుడిగా నమోదు కాబడి (గ్రాడ్యుయేషన్ పూర్తయినవారు) మరియు ఈ జిల్లా నివాసి అయిన ప్రతి పౌరుడు/పౌరురాలు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకొనగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. భారత ఎన్నికల సంఘం వారి ఆదేశముల ప్రకారం గతంలో ఓటరుగా నమోదు కాబడిన వారు కూడా మరల ఇప్పుడు క్రొత్తగా పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోనవలసినదిగా కోరనైనది.

దరఖాస్తుదారులు, తమ దరఖాస్తు (ఫారం-18) తో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఓటరు గుర్తింపు కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం (ఏదేని గుర్తింపు కార్డు) మరియ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించి సంబంధిత కార్యాలయాలలో (రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు మరియు జిల్లాలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాలలో) సమర్పించవలసినదిగా కోరనైనది లేదా ceotelangana.nic.in అనే website ద్వారా online లో కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును.

కావున అర్హులయిన పట్టభద్రులందరూ ఈ అవకాశమును వినియోగించుకొనవలసినదిగా కోరనైనది.

జిల్లా ఎన్నికల అధికారి మరియు

కలెక్టర్, ఖమ్మం